
నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు..


నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న వెల్‌నెస్ హాస్పిటల్స్ ప్రతినిధులు..


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

ఘనంగా మహిళా దినోత్సవం

- పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి సన్మానం

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా సిబ్బందిని సన్మానించారు. అలాగే పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని సన్మానించారు. నగరంలోని పలు పార్టీ కార్యాలయాల్లో కేక్ కటింగ్‌లు నిర్వహించి, సంబురాలు చేసుకున్నారు. మండలాల్లో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. నగరంలోని వెల్‌నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అలాగే పీవో డబ్ల్యూ, సీఐటీయూ సహా పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. మహిళల గొప్పతనాన్ని వివరించారు.

మహిళలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

నిజామాబాద్‌సిటీ: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికారకత సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ మహిళలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధికి పాటు పడుతుందని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మహిళా కాంగ్రెస్ ప్రతినిధులను సన్మానించారు. అనంతరం ఆకుల లలిత మాట్లాడుతూ.. మహిళలకు ఇప్పటికీ అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యత లభించడం లేదన్నారు. వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అభివృద్ధి చెందుతారన్నారు.

బీఆర్ఎస్ హయాంలో మహిళలకు రక్షణ

నిజామాబాద్‌అర్బన్: బీఆర్ఎస్ హయాంలోనే మహిళలకు ఎంతో రక్షణ ఉండేదని నగర మాజీ మేయర్ నీతూకిరణ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె కేక్ కట్ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ హయాంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలన్నారు. అలాగే నగరంలో బీఆర్ఎస్ మహిళా ప్రతినిధులు ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.


రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..


లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..


భీమ్‌ఆర్మీ ఆధ్వర్యంలో..


నగరంలోని ఓ అపార్టుమెంట్‌లో..


కాలూరులో బీజేపీ ఆధ్వర్యంలో..


రావుట్లలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి


నగరంలో జేసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో..


నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో..


నగరంలోని రైల్వేపోలీస్‌స్టేషన్‌లో..


మోపాల్ మండల పరిషత్ కార్యాలయంలో..


మోపాల్ పోలీస్‌స్టేషన్‌లో..


డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో..

క్లుప్తంగా

జిల్లాస్థాయి క్రీడాపోటీలను విజయవంతం చేయండి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు

ధర్పల్లి: మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఈనెల 22, 23న నిర్వహించనున్న జిల్లాస్థాయి క్రీడాపోటీలను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య కోరారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. బాలయ్య మాట్లాడుతూ.. పీవైఎల్, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్, చెస్, పాటల పోటీలను ధర్పల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు నిమ్మల భూమేష్, ఎల్లయ్య, సంజీవ్, ప్రశాంత్, గంగాధర్, మోహన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


ఘన్‌పూర్‌లో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ షాదుల్లా మాట్లాడుతూ.. సీసీరోడ్డు నిర్మాణం కోసం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు లింబాద్రి, సవిత రామకృష్ణ, హరీష్ పటేల్, సాయిలు, భజేందర్, దేవేందర్, రమేష్, మహమ్మద్ హఫీజ్, ప్రసాద్, అహ్మద్ పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ఆరోపణలు మానుకోవాలి

ధర్పల్లి: నిజామాబాద్ ఎంపీ అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి కాంగ్రెస్‌పై చేస్తున్న తప్పుడు ఆరోపణలను వెంటనే మానుకొని, క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌లో నవోదయ విద్యాలయ ఏర్పాటుకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలెక్టర్‌ను కలిసి లేఖ అందించారన్నారు. బోధన్‌కు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నవోదయ విద్యాలయాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం సిగ్గుచేటు అన్నారు. దమ్ముంటే ఎంపీ అర్వింద్ కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాను అభివృద్ధి పరచాలని అన్నారు. నాయకులు చిన్నారెడ్డి, సుభాష్, సురేందర్, రాజేష్ పాల్గొన్నారు.

ధర్పల్లిలో వైద్యశిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 154 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి రక్త నమూనాలను సేకరించి, మందులను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది సుభంగీ, నరేష్ కుమార్, మౌనిక, కృష్ణ, మురళి, సంతోష్, వాజిద్, నవీన్ పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామంలో శుక్రవారం రాత్రి ఓ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో ఇంట్లోని సరుకులు, నగదు, ఎలక్ట్రానిక్ సామగ్రి, దుస్తులు కాలిపోయాయి. ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద నష్టంపై పంచనామా నిర్వహించినట్లు ఎమ్మార్వై గంగరాజం శనివారం తెలిపారు. బాధిత కుటుంబానికి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు ఉమ్మాజీ నరేష్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి)లో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, పల్లకీసేవా చేపట్టారు. ఆదివారం స్వామి వారి కల్యాణం ఉంటుందని అన్నారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలి


ఇందల్వాయిలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఇందల్వాయి: ఎస్సీ వర్గీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలను మూడు వర్గాలుగా విభజించడం సరికాదని ఏ,బీ,సీ,డీ నాలుగు వర్గాలుగా విభజించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం ఇందల్వాయిలో నిరసన తెలుపుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీలకు 9శాతం రిజర్వేషన్ కాకుండా 11శాతం కేటాయించాలని కోరారు. అలాగే మంత్రివర్గంలో ఎస్సీలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలన్నారు. నాయకులు గంధమాల నాగభూషణం, సంఘం కిష్టయ్య, డప్పు నరసయ్య, గంగాధర్, పెద్ద సాయిలు తదితరులు పాల్గొన్నారు.


సిరికొండలో..

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోపాలను సవరించాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మొట్టల దీపక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో శనివారం డప్పుల ప్రదర్శన చేపట్టారు. దీపక్ మాట్లాడుతూ.. వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులుగా చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్, మండల కార్యదర్శి బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాలలకు రిజర్వేషన్ పెంచాలి


బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు నాయకులు

నిజామాబాద్‌నాగారం: మాలలకు రిజర్వేషన్లు పెంచాలని జిల్లా మాలమహానాడు నాయకులు కోరారు. ఈమేరకు వారు శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ వల్ల మాల, మాల ఉపకులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. 2014 నుంచి 2024 వరకు ఎస్సీ కులాల డేటాను సేకరించి మాలలకు 7శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు. అసెంబ్లీ సమావేశాలలో మాలల తరఫున చర్చించాలన్నారు. జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు అనంపల్లి ఎల్లయ్య, కార్యదర్శి నాంది వినయ్‌కుమార్, జిల్లా కన్వీనర్ అలుక కిషన్, కో–కన్వీనర్లు, చొక్కం దేవిదాస్, స్వామిదాస్, గోపు ప్రభాకర్, సంగెమ్ అమృత్, దేవయ్య, బట్టి గంగాధర్, బాలయ్య, శంకరయ్య, గంగాధర్, వెంకటరమణ, నాగరావు తదితరులు పాల్గొన్నారు.

‘కంజర్ అభివృద్ధికి కట్టుబడి ఉంటా’


రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానిస్తున్న కంజర్ కాంగ్రెస్ నాయకులు

మోపాల్: మండలంలోని కంజర్‌లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని కంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేను వారు సన్మానించారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కంజర్ గ్రామంలో సీసీ రోడ్లకు 15 నెలల్లో రూ.30లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.12లక్షలు, అంగన్‌వాడీ భవనానికి రూ.12లక్షలు మంజూరు చేశామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని, త్వరలో జరిగే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. నాయకులు గుడి సుధాకర్‌రెడ్డి, సరికెల శ్రావణ్ పటేల్, గుడి శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, గొల్ల రమేష్, క్యాసాల అమన్ ఉన్నారు.

లక్కంపల్లి సెజ్‌ను పరిశీలించాలి

పెర్కిట్: యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే నందిపేట మండలం లక్కంపల్లి సెజ్, ఆర్మూర్ పట్టణంలోని లెదర్ పార్కును పరిశీలించాలని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు శనివారం ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డికి అంకాపూర్‌లో వినతిపత్రం అంజదేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో లక్కంపల్లి సెజ్, లెదర్ పార్కులు ఏర్పాటైనట్లు తెలిపారు. వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేదలు, వికలాంగులకు అవకాశాలు కల్పించే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు. పట్టణంలోని 36 వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శనివారం ఇంటి పన్ను వసూలు చేశారు. దీర్ఘకాల ఇంటి పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు దత్తారెడ్డి, మహేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్ దొండి రమణ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,800	వెండి(కిలో)	1,01,200
22 క్యారెట్స్	81,400	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సెల్	రిటైల్		హోల్‌సెల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

మోర్తాడ్: మండలంలోని ధర్మోరాలో శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను శనివారం ఘనంగా చేపట్టారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణకర్త ముస్కు అనూప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 ఛావా(తెలుగు)-11.00.4.40.10.30; ఛావా(హిందీ)-1.45, 7.40

స్క్రీన్-2 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30; నారి(తెలుగు)-4.40; రా.. రాజా(తెలుగు)-10.30

స్క్రీన్-3 జిగేల్(తెలుగు)-11.00; కింగ్స్టన్(తెలుగు)-1.30, 7.30; రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఛావా(తెలుగు)-10.00; కింగ్స్టన్(తెలుగు)-1.20, 7.40; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40

స్క్రీన్-2 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15; ఛావా(హిందీ)-1.30, 10.50; సివంగి(తెలుగు)-4.50; ఛావా(తెలుగు)-7.30

స్క్రీన్-3 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25; ఛావా(తెలుగు)-1.35; మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50; కింగ్స్టన్(తెలుగు)-10.45

స్క్రీన్-4 నారి(తెలుగు)-10.35; మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10; కోపమా(తెలుగు)-1.30; సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20

లలితామహల్	సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్	ఛావా (తెలుగు)

పాత చీరలే పంటకు రక్షణ



బాల్కొండ: పాతచీరలే పంటకు రక్షణగా మారుతున్నాయి. మండలంలోని జలాల్‌పూర్, నాగాపూర్ గ్రామాల రైతులు పంట భూముల్లో అధికంగా కూరగాయలను సాగు చేస్తున్నారు. వాటిని అడవి పందుల భారీ నుంచి కాపాడుకునేందుకు పంట చుట్టూ పాత చీరలను కడుతున్నారు. దీంతో పంట లోపలికి అడవి పందులు, ఉడతలు రాకుండా చీరలు రక్షణగా ఉంటున్నాయి.

సంక్షిప్తం

పోగొట్టుకున్న ఫోన్ అందజేత

సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామానికి చెందిన సాయిలు తన ఫోన్‌ను గతంలో పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు విచారణ చేపట్టి ఫోన్‌ను రికవరీ చేశారు. శనివారం సిరికొండ పీఎస్‌లో బాధితుడికి ఫోన్‌ను ఎస్సై రామ్ అందజేశారు.

బాలసదన్‌లో పండ్ల పంపిణీ



ఖలీల్‌వాడి: నగరంలోని బాలసదన్‌లో శనివారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అంతకుముందు పిల్లల మధ్య కేక్‌కట్ చేశారు. బార్ ప్రతినిధులు రాజ్‌కుమార్ సుబేదార్, న్యాయవాదులు వసంతరావు, విగ్నేష్, లక్ష్మణ్, పిల్లిశ్రీకాంత్, సుజిత్, నాగ సురేష్, ప్రకాష్, యూనిస్‌ఖాన్, గోవర్ధన్ జైపాల్, అయ్యూబ్, సంతోష్ ఉన్నారు.

మాజీ మేయర్ కుటుంబానికి పరామర్శ



నిజామాబాద్‌అర్బన్: నగర మాజీ మేయర్ ఆకుల సుజాత–శ్రీశైలం కుమారుడు ఇటీవల మరణించాడు. దీంతో బాధిత కుటుంబాన్ని శనివారం అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ధర్పల్లి మండలంలో బైక్ ర్యాలీ



ధర్పల్లి: మండలంలోని రేకులపల్లి, దుబ్బాక, ధర్పల్లి, సీతాయిపేట్, వాడి, హొన్నాజీపేట్ గ్రామాల్లో శనివారం సత్యసాయి జిల్లా సేవా సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏప్రిల్ 5, 6, 7న ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తికి బైక్‌పై యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులను పొందాలని సూచించారు.

భక్తులకు అన్నదానం

నిజామాబాద్‌రూరల్: ఆర్యనగర్‌లోని హనుమాన్ మందిరంలో శనివారం అక్షర భారతి పాఠశాల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. పాఠశాల యజమాని దాసరి రమేష్, రవీందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజమౌళిగుప్తా, హనుమాండ్లు, సభ్యులు పాల్గొన్నారు.